ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ఋణాలు మరియు అడ్వాన్సులు –మోటార్ కారు అడ్వాన్సు – శ్రీ కె.నారాయణ బాబు, విభాగాధికారి, సాధారణ పరిపాలన (ఓ.ఎం-II) శాఖకు మోటార్ కారు కొనుగోలు కోసం అడ్వాన్సు రూ. 6,00,000/- మంజూరు చేస్తూ – ఉత్తర్వులు – జారీ చేయడమైనది.

----------**సాధారణ పరిపాలన**

(సిబ్బంది . II) శాఖ

జి.ఓ.ఎం.ఎస్.సంఖ్య. 30 **తేది: 06.03.2019.**

క్రింది వాటిని చదవండి :-

1. జి.ఓ.ఎంఎస్.నెం. 167, ఆర్థిక (హెచ్ఆర్.VI-ఎ&ఎల్-టిఏ) శాఖ, తేదీ : 20-09-2017.
2. జి.ఓ.ఆర్.టి.నెం. 1519, ఆర్థిక (హెచ్ఆర్.5- టిఎఫ్ఆర్ & ఎ&ఎల్ మరియు ఇడబ్ల్యుఎఫ్) శాఖ, తేదీ: 24-07-2018.
3. లెటర్ నెం.211/వీసీ.ఏఏ2/2018,ఏపివిసి,సచివాలయం,తేదీ:19.12.2018.
4. జి.ఓ.ఆర్ టి.నెం.52, ఆర్థిక(హెచ్ ఆర్ 5,టి ఎఫ్ ఆర్ &ఏ&ఎల్ మరియు ఇడబ్ల్యుఎఫ్శాఖ (, తేదీ:08.02.2019.
5. సాధారణ పరిపాలన శాఖ, విభాగాధికారి అయిన శ్రీ కె.నారాయణ బాబు నుండి అందిన కొటేషన్ తేదీ: 09.02.2019.
6. యు.ఓ.నోట్.నెం.ఓపిఈఎన్0ఎల్ఎన్ఏడి/1/సిబ్బంది-II/ఏ2/2018-2, సాధారణ పరిపాలన (సిబ్బంది-II) శాఖ,తేదీ:26.02.2019.

****

ఉత్తర్వు:

ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక సంహిత, మొదటి సంపుటము యొక్క ఆర్టికల్ 238 క్రింద పై 2వ నిర్దేశము లో అభ్యర్థించిన విధంగా శ్రీ కె.నారాయణ బాబు, విభాగాధికారి, సాధారణ పరిపాలన(ఓ.ఎం-II) శాఖ వారికి మోటరు కారు కొనుగోలు చేయుటకు మోటార్ కారు అడ్వాన్సు క్రింద రూ. 6,00,000/- లను (అక్షరాల ఆరు లక్షల రూపాయలు మాత్రమే) ఈ క్రింది షరతులకు లోబడి మంజూరు చేయడమైనది:

i. అడ్వాన్సు ముట్టిన నాటి నుంచి ఒక నెల లోపు మోటారు కారు కొనుగోలు మరియు చెల్లింపు పూర్తి చేయవలెను. కొనుగోలు చేయుటలో విఫలమైనచో, అడ్వాన్సు పూర్తి మొత్తమును వడ్డీతో సహా ప్రభుత్వమునకు తిరిగి చెల్లించవలయును;

ii. కొనుగోలు చేసిన మోటారు కారును ప్రభుత్వానికి తాకట్టు పెడుతూ, అతను ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక సంహిత, రెండవ సంపుటము యొక్క ఫారం -14 లోని తనఖా పత్రమును పూర్తి చేసి సమర్పించ వలయును;

iii. మోటార్ కారు కొరకు మంజూరు చేయబడిన అడ్వాన్సు అసలు మరియు వడ్డీతో సహా తిరిగి చెల్లించే వరకు, కొనుగోలు చేసిన మోటార్ కారుకు అగ్ని ద్వారా కలిగే నష్టానికి, దొంగతనం లేదా ప్రమాదమునకు సంబంధించి భీమా చేయించాలి. భీమా చేయించుటలో విఫలమైనచో, అడ్వాన్సు పూర్తి మొత్తమును వడ్డీతో సహా ప్రభుత్వమునకు తిరిగి చెల్లించాలి.

2. మోటారు కారు కోసం చెల్లించిన అసలు ధర పుచ్చుకొన్న అడ్వాన్సు కన్నా తక్కువ ఉంటే, మిగిలిన మొత్తం ప్రభుత్వానికి వెనక్కి ఇవ్వాలి. మోటారు కారు కొన్న వెంటనే అడ్వాన్సు తీసుకొన్న తేది, మోటారు కారు కొన్న తేది , కారు బీమా చేసిన తేదీల సమాచారముతో మోటారు కార్ యొక్క కొనుగోలు ధర యొక్క అసలు స్టాంప్ రసీదును జత పరుస్తూ ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక సంహిత, రెండవ సంపుటము యొక్క ఫారం – 14 లోని తనఖా పత్రమును రాసి ప్రభుత్వమునకు సమర్పించాలి.

3. మోటారు కారు బీమా చేయించబడిన భీమా సంస్థ చిరునామా తో వ్రాయబడిన ఫారం-15 లోని లేఖతో పాటుగా ఎవరి పేరున భీమా పాలసీ చేయబడినదో, సదరు పాలసీను ప్రభుత్వమునకు సమర్పించాలి.

(త్రిప్పి చూడుము)

4. మంజూరు చేసిన రుణాన్ని నెలకు రూ.7500/- చొప్పున 80 నెలసరి వాయిదాలలోను మరియు అడ్వాన్సుపై వడ్డీను సంవత్సరానికి 5 ½ % రేటును 10 నెలసరి సమాన వాయిదాలలో తన జీతం నుండి వసూలు చేయబడుతుంది. అడ్వాన్సు తీసుకొన్న తదుపరి మాసము నుంచి సదరు అధికారి యొక్క జీతం నుండి, మంజూరు చేసిన అడ్వాన్సును, వసూలు చేయడం ప్రారంభమవుతుంది.

5. సదరు అధికారి, ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక సంహిత మొదటి సంపుటము లోని ఫారం (సి) 13- ప్రకారము రాసిన ఒప్పందమును పరిశీలించబడినదని మరియు సక్రమముగానే ఉన్నదని మరియు సదరు అధికారి నుంచి పూచికత్తును తీసుకొని శాఖలో భద్రపరచడమైనదని ఉప చెల్లింపులు మరియు ఖాతాల అధికారి, ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ శాఖ, వెలగపూడి కి తెలియజేయడమైనది.

6. ఈ ఖర్చును పై రెండవ మరియు మూడవ నిర్దేశం లో తెలిపిన ఉత్తర్వులలో ఈ శాఖ కు కేటాయించిన నిధుల నుండి భరించాలి మరియు క్రింది పద్దుకు డెబిట్ చేయవలెను:

"ఎం హెచ్ -7610- ప్రభుత్వోద్యోగులకు ఋణములు; ఎం.హెచ్ 202 –మోటార్ వాహనము కొనుగోలుకు అడ్వాన్సు –ఎస్ హెచ్ (04) మోటారు కారు కొనుగోలుకి ఋణాలు"

7. సదరు అధికారి గత ఐదు సంవత్సరములలో ఎటువంటి ఏ ఇతర మోటారు వాహన అడ్వాన్సు తీసుకోలేదని మరియు ఇది అతనికి మోటారు కారు కొనుగోలుకు మంజూరు చేసిన మొదటి అడ్వాన్సు అని ధ్రువీకరించడమైనది.

8. మంజూరు చేసిన మొత్తాన్ని సదరు అధికారికి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , సచివాలయ శాఖ, వెలగపూడి నందు గల సేవింగ్స్ ఖాతా సంఖ్య: 52088469543, కు జమ చేయవలసినదిగా సాధారణ పరిపాలన (చెల్లింపులు-ఎ) శాఖను కోరడమైనది.

9. అమలులో ఉన్న నియమాలు మరియు ఉత్తర్వుల ప్రకారము ఈ ఉత్తర్వులకు ఆర్థిక శాఖ వారి అనుమతి అవసరంలేదు.

(ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

క్రింది వారికి:

శ్రీ కె.నారాయణ బాబు, విభాగాధికారి, సాధారణ పరిపాలన(ఓ.ఎం-II) శాఖ.

సాధారణ పరిపాలన (చెల్లింపులు-ఎ/ సిబ్బంది-II) శాఖ.

ఉప చెల్లింపులు మరియు ఖాతాల అధికారి, ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ శాఖ, వెలగపూడి.

ఆర్థిక (అడ్వాన్సులు & ఋణాలు) శాఖ.

ప్రధాన గణకుడు, ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాద్.

/ /ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది //

విభాగాధికారి